GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
మంగళవారం 21-04-2026



# జయశంకర్ జిల్లాలో 'సీఎం రేవంత్ రెడ్డి' పర్యటన

## సీఎం పర్యటనలో భారీ బందోబస్తు
## క్షేత్రస్థాయి పరివేక్షణలో అధికార యంత్రాంగం
## ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ
## రైతు భరోసా రెండవ విడత నిధుల విడుదల



02

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయశంకర్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కుంగిపోయిన మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ పిల్లర్లను ఆయన స్వయంగా పరిశీలించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి బ్యారేజీ వద్ద తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కుంగిన 7వ నంబర్ పిల్లర్ తో పాటు పగుళ్లు ఇచ్చిన ఇతర ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు బ్యారేజీకి జరిగిన నష్టాన్ని, పునరుద్ధరణ పనుల పురోగతిని సీఎంకు వివరించారు. పర్యటన అనంతరం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో సీఎం కీలక భేటీ నిర్వహిస్తారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు మరమ్మతు పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షా కాలం రాకముందే రక్షణ చర్యలు చేపట్టాలని, నిధుల కొరత లేకుండా చూస్తామని స్పష్టం చేశారు.

# సమాజంలో అంగన్వాడీ టీచర్లది గురుతర బాధ్యత

- అంగన్వాడి టీచర్ల సమస్యలను ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తా...
- గతంలో ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకు వెళ్ళలేని పరిస్థితి...
- ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఈ ప్రజా ప్రభుత్వంలో ఉంది...
- అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లు అందజేత...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

03

# కిస్మత్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు

గండిపేట(క్రైం మిర్రర్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద యూసిడి కార్యకలాపాలపై, ప్రభుత్వ పథకాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం కిస్మతపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వివిధ కార్పొరేషన్ల నుంచి మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల సిబ్బంది హాజరై తమతమ విభాగాల్లో అమలవుతున్న పథకాలపై సంక్షిప్తంగా వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం, ఫ్రీ బస్సు, గృహలక్ష్మీ, గృహ జ్యోతి, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేసి, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూసీడి సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, స్థానిక మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# బుద్వేల్ గ్రామంలో హోరెత్తించిన హిందూ సమ్మేళనం



- వేలాదిగా తరలివచ్చిన హిందూ బంధువులు

**గండిపేట(క్రైం మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బుద్వేల్ గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా, అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి వేలాదిగా హిందూ బంధువులు తరలివచ్చి గ్రామాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో నింపేశారు. మాణికేశ మహాప్రస్థానం ధర్మార్పైడ్ కు చెందిన శ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ, తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, బ్రహ్మర్షి రేవల్లి రాజుశర్మ, చండీ ఉపాసకులు ముఖ్య వక్త డా. వేద ప్రకాశ్, మహిళ వక్త ప్రసన్న లక్ష్మీ లు కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక శివాలయంలో దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు చేసే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హిందూ బంధువులను జాగృతం చేసేందుకు ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగిన ఈ సమ్మేళనం హిందూ ఐక్యతను చాటిచెప్పింది. శంకర స్వామిజీ మాట్లాడుతూ సృష్టి ఆరంభం నుంచే సనాతన ధర్మం ఉంది అన్నారు. హిందూ సంస్కృతి ఎంతో పురాతనమైనదన్నారు. ప్రపంచంలోనే కొన్ని దేశాలు తమపై దాడి జరిగిన వెంటనే మతాలను మార్చుకోవడం జరిగిందన్నారు. వేలాది సంవత్సరాలుగా ఎన్నో దాడులు జరిగినా మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను, సనాతన ధర్మం మాత్రం మన భారతదేశంలో కొనసాగడం సనాతన ధర్మం యొక్క గొప్పతనం అన్నారు. మనమంతా హిందువులం భరతమాత ముద్దుబిడ్డలం అని తెలియపడానికే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా ప్రపంచ దేశాల్లో నిలిపేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925 ఆవిర్భవించిందన్నారు. విభజించి పాలించు అనే సిద్ధాంత తోటి మనల్ని విభజించారన్నారు. ఏ కారణాలతోనైనా మనము విడిపోవద్దు అన్నారు. రాజు శర్మ మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారని మరికొందరు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని రాజు శర్మ పేర్కొన్నారు. హిందూ ధర్మం కోసం త్యాగాలు చేసిన వారు ఆనందపడే రోజులు మనం ఇవ్వలేమా అంటూ రాజు శర్మ ప్రశ్నించారు. విదేశాల నుండి వచ్చిన కొందరు వారి జాడ్యాన్ని మనకు అంటగట్టారని తెలిపారు. గతంలో యజ్ఞోపవీతం అందరికీ ఉండిందని ఈ రోజుల్లో దాన్ని ధరించడం లేదని పేర్కొన్నారు. హిందూ ధర్మం చెప్పింది నాలుగే వర్ణాలు.చేస్తున్న పనిని బట్టి వారిని గుర్తించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సమ్మేళనం అనే మాట రాకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. మతం మారిన వారి విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో మతం మారిన వారు సుప్రీంకోర్టును ప్రశ్నించలేక బ్రాహ్మణులపై విరుచుకుపడుతున్నారు. హిందువులలో ఏ వర్గం వారికైనా సమస్య వస్తే ఆయా వర్గాలకు సంబంధించిన సంఘాలు మాత్రమే స్పందిస్తున్నాయని అలాంటప్పుడు ఐక్యమత్యం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నేడు తల్లిదండ్రులు తమ చిన్నారులకు రింగారింగా రోజెస్, జానీజానీ ఎస్ పాపా అనే పాటలు మాత్రమే నేర్పిస్తున్నారని అవి హిందూ ధర్మానికి సంబంధించినవి కావని తెలిపారు. చిన్నారులు చదువుతున్న రింగా రింగా రోజెస్ అనే పాటపై స్వామిజీ ఇచ్చిన విశ్లేషణ సమ్మేళనానికి విచ్చేసిన వారిని ఆలోచింప చేసేలా ఉంది. ఒక దేశంలో చిన్నారులకు సంభవించిన వ్యాధి కారణంగా చనిపోయిన వారిని ఒకచోట వేసి శవాల చుట్టూ తిరుగుతూ పాడే పాట ఈ రింగా రింగా రోజెస్ అంటూ వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు దేవుళ్ళు అయిన రామలక్ష్ముల పేర్లు పెట్టుకుంటున్నారు కానీ సోదర ప్రేమకు నిదర్శనంగా ఉండే వారి గురించి మాత్రం చెప్పడం లేదు అంటూ గుర్తు చేశారు. డాక్టర్ పేద ప్రకాష్ మాట్లాడుతూ వేలాది సంవత్సరాల క్రితమే భారతదేశానికి ఒక ఉజ్వలమైన చరిత్ర ఉందని డాక్టర్ వేద ప్రకాష్ తెలిపారు. మన భారత దేశంలో హిందువులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని మనం ఎవరమో మర్చిపోయిన స్థితిలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తోపాటు అనుబంధ సంస్థలైన భజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ లాంటి సమస్యల దశాబ్దాల పోరాటాల ఫలితంగా నేడు మనం అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించుకోగలిగామని తెలిపారు. అదేవిధంగా కాశీ, మధుర లలో కూడా మనం సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. హిందూ సమ్మేళనం లో భాగంగా బుద్వేల్ గ్రామంలోని ప్రధాన వీధులన్నీ కాషాయ జెండాలతో అలంకరించబడగా, యువత, మహిళలు, పెద్దలు సమానంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు కార్మికుల డిమాండ్ డే

**గండిపేట(క్రైం మిర్రర్):** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్ డబ్ల్యు ఎఫ్ డిపో కమిటీ ఆధ్వర్యంలో సోమవార రాజేంద్రనగర్ బస్ డిపో ముందు కార్మికులు డిమాండ్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్డబ్ల్యుఎఫ్ డిపో కమిటీ కార్యదర్శి వడ్డే చంద్రయ్య, ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ లు మాట్లాడుతూ సమ్మె కార్మికుల హక్కు అని సమ్మెను నిర్వీర్యం చేసే చర్యలు విడనాడాలని అన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వము చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బస్సుల పేరుతో కార్మికులను ఇతర రీజియన్లకు పంపే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. సంస్థ కోసమే పని చేస్తున్న ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి సమంజసం గా లేదని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు అమలు చేయాలని కోరారు. సమ్మె చేయకూడదని అధికారులు కౌన్సిలింగ్ చేస్తూ కార్మికుల్ని భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వము చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమ్మెను నివారించాలని ఎస్డబ్ల్యుఎఫ్ విజ్ఞప్తి చేస్తున్నదని అన్నారు. కార్మికులు డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలను ధరించి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జయశంకర్ జిల్లాలో 'సీఎం రేవంత్ రెడ్డి' పర్యటన

జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాల ఎస్పీలు సంకీర్త, శబరిస్ ఆధ్వర్యంలో 20 మంది డీఎస్పీలు 50 మంది సీఐలు 115 మంది ఎస్ఐలు 1500 మంది కానిస్టేబుళ్లతో మేడిగడ్డ కాళేశ్వరం నస్తూర్ పల్లి వద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కాళేశ్వరం వద్ద మేడిగడ్డ వద్ద ఈరోజు ఉదయం నుంచే పోలీస్ బలగాలు మోహరించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదట కాళేశ్వరం దేవస్థానం వద్ద భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రూ.198 కోట్లతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అంతకుముందు కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనుల భూమిపూజలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయొద్దని అధికారులను సూచించారు. ఈ సందర్భంగానే కాళేశ్వరం పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలపై దృష్టి సారించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన ఈ పర్యటనలో ఆలయ అభివృద్ధి నుంచి మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితుల వరకు సమగ్రంగా పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన శ్రీకారం చుట్టారు.

**కాటారం (నస్తూరు పల్లి)లో బహిరంగ సభ..**

మేడిగడ్డ పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి కాటారంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ వేదిక నుంచే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' రెండో విడత నిధులను ఆయన విడుదల చేశారు. ఒకవైపు మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాలలో సభ నిర్వహిస్తున్న తరుణంలో, రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు రావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు, కాళేశ్వరం ప్రాజెక్టును మళ్లీ వినియోగంలోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం ఈ పర్యటన ద్వారా సంకేతాలు ఇచ్చారు. ఈ పర్యటనలో మంత్రులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి,పి.ఎం.పి. నూతన కార్యవర్గం ఎన్నిక.



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని ఆర్ఎంపీ,పిఎంపి లఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.పిట్లం మండల అధ్యక్షుడిగా కోలి రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్ పాటిల్,గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రాము,జనార్దన్,మండల ఉపాధ్యక్షులుగా గొల్ల సాయిలు,కోశాధికారిగా వెంకట్రాంరెడ్డి,ముఖ్య సలహాధికారిగా రమణ గౌడ్ లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నిజ్జన విట్టల్,జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మాణిక్యం,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ రావు,జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్,రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి,బుచ్చిరెడ్డి,మెడికల్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్,యాదగిరి,రాజు,కృష్ణ,అంజి పలువురు శాలువాతో పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చౌటుప్పల్,ఏప్రిల్ 20, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, ఎనగంటి తండా, అల్లాపురం, పీపలపహాడ్, దేవలమ్మ నాగారం, కొయ్యలగూడెం, చిన్నకొండూర్, మసీదుగూడెం,నక్కలగూడెం గ్రామాలలో సోమవారం ఐ.కే.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆకుల ఇంద్రసేనారెడ్డి తహసీల్దార్ వీరబాయి, మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు లు పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు దర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాణాల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, బోయ వెంకటేశ్, కాటేపల్లి నవీన్, ఏపీ ఎంఎం యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ జగజ్యోతి బసవేశ్వర 873 వ జయంతి వేడుకలో పాల్గొన్న

మనసురాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి.



**ఎల్బీనగర్ ఏప్రిల్ 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఎల్.బి నగర్ నియోజకవర్గం, వనస్థలిపురం రైతు బజార్ వద్ద ఉన్న శ్రీ జగజ్యోతి బసవేశ్వర 873 వ జయంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి తెలంగాణ వీరశైవ లింగాయత సంఘ సభ్యులతో కలిసి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ఘన నివాళులు అర్పించిన,అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ..శ్రీ జగజ్యోతి బసవేశ్వర సమాజంలో సమానత్వం,నీతి, సేవా భావాన్ని ప్రచారం చేసిన ఎంతో గొప్ప మహనీయుడని వారి ఆలోచనలు మనందరికీ ప్రేరణగా నిలుస్తాయి అని అన్నారు. ఆ కాలంలో కుల వివక్ష అనేది లేకుండా ఉండాలని మనమందరం సమానంగా ఒకతాటిపై హిందువులమనే ఐక్యతతో ఉండాలని వారు తెలియపరిచిన బాటలో మనందరం కొనసాగాలని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దీపావళి శ్రవణ్ కుమార్,సీమ సోమనాథ్,కాటం క్రాంతి గౌడ్,దామోదర్ గౌడ్,సీమ చంద్రశేఖర్, అరుణ్,ప్రభాకర్,దీపావళి సందీప్, దీపావళి శ్రీకాంత్,సాయి చరణ్,సాయి చరణ్,మహేశ్వర్, అభినవ్ మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అంగన్వాడీ టీచర్లది గురుతర బాధ్యత

- అంగన్వాడీ టీచర్ల సమస్యలను ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తా...
- గతంలో ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకు వెళ్లలేని పరిస్థితి...
- ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఈ ప్రజా ప్రభుత్వంలో ఉంది...
- అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లు అందజేత...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





**చౌటుప్పల్,ఏప్రిల్ 20,క్రైమ్ మిర్రర్ :** సమాజంలో అంగన్వాడి ఉపాధ్యాయులది గురుతర బాధ్యత అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 357 మంది అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు చరవాణి లను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...గత పాలకుల పాలనలో ప్రజా సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఉండేది కాదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ చిన్న ప్రజా సమస్యలైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలకు ఇతర ప్రజాప్రతినిధులకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫార్మ్ లు



అందజేశారు... అంగన్వాడీ టీచర్లు సమాజంలో గురుతల బాధ్యతను నిర్వహిస్తున్నారని పేరుకు వాళ్లు చేసే పోస్ట్ చిన్నదైనా బాధ్యతలు మాత్రం పెద్దవన్నారు.ఆరు సంవత్సరాల లోపు బాల బాలికల ను కన్నతల్లు లాగా కంటికి రెప్పలా చూసుకుంటున్నారని వారికి ప్రభుత్వం ఎంత చేసిన తక్కువేనన్నారు.అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్సుని సందర్శించి సొంతంగా తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ

**చౌటుప్పల్,ఏప్రిల్ 20, క్రైమ్ మిర్రర్ :** ఉచిత వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో వివేరా హాస్పిటల్ సౌజన్యంతో గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..ప్రైవేటు ఆస్పత్రి వర్గాలు పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. గ్రామం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లలేని ప్రజలకు ఈ వైద్య శిబిరం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు నెలకు ఒకసారి గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ కొంతం నరేందర్ రెడ్డి, వైద్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కాసార్ల శ్రీనివాసరెడ్డి



**చౌటుప్పల్,ఏప్రిల్ 20, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ 7 వార్డు వార్డు పరిధిలో ఇండ్లపై నుండి వెళ్తున్న 11 కేవీ కరెంటు వైర్లు తొలగించాలని కోరుతూ సోమవారం మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రంను అందజేశారు. కరెంటు వైర్లను విద్యుత్ అధికారులతో మాట్లాడి త్వరలోనే తొలగిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చినారని కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి,మున్సిపల్ నాయకులు గుండెబోయిన ఐలయ్య యాదవ్, దొమ్మాటి మధుసూదన్ రెడ్డి,కాసర్ల విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.ం

# పిట్లంలో జాగృతి నాయకుల ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** ఈనెల 25వ తేదీన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ప్రారంభంకానున్న నూతన పార్టీకి సంబంధించిన పోస్టర్ను కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల స్థానిక జాగృతి నాయకులు సోమవారం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....పార్టీ లక్ష్యాలు,కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షులు ఆదిల్,పిట్లం మండల జాగృతి అధ్యక్షులు నీలకంటి మనోహర్,మండల అధ్యక్షులు అభ్యాస,యూత్ ప్రెసిడెంట్ అబ్రార్,సభ్యులు ప్రశాంత్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం మిర్చి మార్కెట్ లో తెలుగు యువత నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 76 వ జన్మదిన వేడుకలు ఖమ్మం మిర్చి మార్కెట్ లో హమాలీల సమక్షంలో ఘనంగా జరిగినాయి. తెలుగు యువత నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో హామీలలతోఉన్న కేక్ కటింగ్ చేసిన అనంతరం మిర్చి మార్కెట్ లో ని 300 మంది హమాలీల కు అన్నా క్యాంటీన్ ఖమ్మం తరపున అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆంజనేయులు నరేష్ నవీన్ అశోక్ రవిసతీష్ అజయ్ మరియు హమాలీలు పాలుగోన్నారు.

## వలిగొండ కేర్చిపల్లి గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూవలిగొండ పట్టణం నుండి రైల్వే స్టేషన్ వరకు బిటి రోడ్డు సౌకర్యం కల్పించాలని వలిగొండ పట్టణంలోని సాయినగర్ కాలనీలో భీమ లింగం కాల్వ బ్రిడ్జిపై సైడ్ వాల్స్ నిర్మించాలని,వలిగొండ వ్యవసాయ మార్కెట్లో కూల్చివేసిన ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని పట్టణంలో రోడ్డు వెడల్పులో భాగంగా నిర్మిస్తూ ఆగిపోయిన డ్రైనేజీ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేయాలని పట్టణంలో అర్హులైన అనేక మంది పేదలకు ఇందిర ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేర్చిపల్లి నుండి మొగిలిపాక వరకు,కేర్చిపల్లి నుండి కదిరేణి గూడెం వరకు బీటీ రోడ్లను నిర్మించాలి కేర్చిపల్లి నుండి భువనగిరికి వెళ్లే పులిగిల్ల రోడ్డుకు, మరియు కేర్చిపల్లి నుండి వెలువర్తి వరకు అధ్వానంగా మారిన బీటీ రోడ్డు కు మరమ్మత్తులు చేపట్టాలని కేర్చిపల్లి గ్రామం నుండి సుంకిశాలకు వెళ్లే లింకు రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్,మెరుగు వెంకటేశం,కందడి సత్తిరెడ్డి,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, కేర్చిపల్లి శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం,సహాయ కార్యదర్శులు నానాచర్ల రమేష్, కందడి శ్రీనివాసరెడ్డి,నాయకులు శీలం ఇందిర, కొండూరు సత్తయ్య, కందగట్ల సాయి రెడ్డి, ఆలకుంట్ల నరసింహ,లోడే మల్లేశం, దయ్యాల సత్యరాములు, కందడి బుచ్చిరెడ్డి, మైసోల్లనరేందర్, ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**దేశంలోనే ఏకైక విజినరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు**

**డాక్టర్ పులిపాటి ప్రసాద్**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం పౌరసమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ రాష్ట్ర తెలుగు యువత విద్యార్థులు కేకు కట్ చేసి నారా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏకైక విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. దార్శనికత ఐటీ రంగ విస్తరణ ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన సమర్థవంతమైన పరిపాలనకు ప్రసిద్ధి చంద్రబాబుకే సాధ్యం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ స్థాపనతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో నిలిపి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. 2026 నాటికి 22 నెలల్లోనే రూ. 9.36 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, అమరావతిని అభివృద్ధి చేస్తున్న విజనరీ నేతగా నిలిచారని అన్నారు. 1990లలోనే ఐటీ రంగాన్ని గుర్తించి హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ హబ్‌గా మార్చారు హైటెక్ పరిపాలన ఇ-గవర్నెన్స్ రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకమైన వేగవంతమైన పరిపాలన అందించారని తెలిపారు ఈ కార్యక్రమం నందు ఖమ్మం జిల్లాకు చెందిన యువతరం నటులు నటించిన కడదాక నీవెంటే చిత్రం రష్యానందు జరిగిన స్పేస్ ఫెస్టివల్ నందు బెస్ట్ ఫీచర్ ఫిల్ముగా ఎంపికైన సందర్భంగా చిత్ర బృందాన్ని డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు హాస్పిటల్ నందు రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం రైల్వే స్టేషన్ నందు గల వృద్ధులకు వస్త్ర దానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పౌర సమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెలుగు యువత రాష్ట్ర నాయకులు నాగళ్ళ శ్రీనివాస్ చౌదరి కడదాక నీ వెంటే చిత్రబృందం హీరో దర్శకుడు కిషోర్ ఇనుపనూరి అనిల్ మద్దెల భోగరాజు శోభన్ బాబు పులిపాటి ప్రసాద్ విద్యాసంస్థల అధ్యాపక బృందం ప్రతాప్ శ్వేత శ్రీనివాస్ నీరజ అక్ష అఖిల్ సాయిశ్రీ శిరీష సునీత మౌనిక మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అందించిన సహకారం మరువలేనిది : పులిపాటి ప్రసాద్ టిఎన్ఎస్ యూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడిగా రెండేళ్లు చంద్రబాబు నాయుడు దగ్గర పని చేశానని రాజకీయంగా నాకు ఆవకాశం కల్పించిన ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు లకు ఎంతో రుణపడి ఉంటానని ఈ సందర్భంగా డాక్టర్ పులి ప్రసాద్ తెలిపారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి వేడుకలు....



**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గోని బసవేశ్వర స్వామి చిత్రపటానికి పూలమాలలు వెసి ఘనంగా నివాళులు అర్పించారు. సుమారు 200 మంది మహిళసోదరిమణులకు చీరల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహాత్మ శ్రీ బ స్వశ్వర 893 వ జయంతి శుభాకాంక్షలు తెలియచేసారు. హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా బస్వేశ్వరుడి జయంతి వేడుకలు నిర్వహించుకోవడం గొ ప్ప విషయం అని. బస్వేశ్వరుడి జయంతి సందర్భంగా పేద మహిళలకు చీరలను అందచేయడం చాలా గొప్ప విషయం అని, కొండా విజయ్ కుమార్ సామాజిక సేవలను చైర్మన్ గాంధీ కొనియాడారు. విద్య, సమాజం, సమానత్వం గురించి పోరాటం చేసిన మహనీయుడు, సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుని జయంతి సందర్భంగా వారికివే మా నివాళులు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్బండ్పై బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి. ఏటా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారు. లింగాయత్ జాతి గౌరవాన్ని మరింత పెంచేలా.. లింగాయత్ల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు, కోకాపేటలో బసవ భవన్ ఏర్పాటు కోసం విలువైన స్థలం కేటాయించి రూ. 10 కోట్ల నిధులను సమకూర్చడం జరిగిందన్నారు. అదేవిధంగా అపూర్వ ప్రజాస్వామ్య వాది బస వేశ్వరుడు. పాల్కురి సోమనాథుడు తన ఆరాధ్య దైవమైన బస్వేశరుని పై బసవ పురాణం రాశారని, ఆయన గొప్పతనాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం పార్లమెంట్ ప్రాంగణంలో బస వేశ్వరుని విగ్రహన్ని ఏర్పాటు చేసింది అని అదేవిధంగా లింగాయత ధర్మకర్త సృష్టి కర్త మహాత్మ బస్వేశ్వరుడు విశ్వ గురువు. మహా మానవతా వాది, సంఘ సంస్కర్త, కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడనికి క్రీ.శే. 12 వ శతాబ్దంలో నే పునుకున్న మొదటి సాంఘిక విప్లవకారుడని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు బసవేశ్వర జీవితం ను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవాలని, యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం ఆయన జీవితం అని. బసవేశ్వర ఆశయల సాధనకు ప్రతి ఒక్కరు కృష్ణ చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్ శర్మ, బుచ్చిరెడ్డి, హోప్ పౌండేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలనిప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్‌పురం, మాందాపురం, నాతాళ్ళగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.గత సంవత్సరంలో సుమారు 3 లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈసంవత్సరం సుమారు 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలిపారు. రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు వడ్లపై క్వింటాల్‌కు 500 బోనస్‌అందిస్తున్నామని వెల్లడించారు. ఈ చర్య రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు,తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని,ధాన్యం తేమ శాతం పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం



లేకుండా వెంటనే కొనుగోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కేంద్రాల వద్ద తాగునీరు,ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,ఐకేపీ ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన బసవేశ్వరుని 893 వ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ ఏప్రిల్ 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనస్థలిపురంలోని డబల్ బెడ్రూంల వద్ద వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 893వ జయంతి ఉత్సవాల సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన 1134 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడిలో మాదిరాజు,మాదలంబిక దంపతులకు బసవేశ్వరుడు జన్మించారని తెలిపారు. వేద పండితుల కుటుంబంలో జన్మించిన ఆయన,కళ్యాణ రాజధానిలో ప్రధానమంత్రిగా పనిచేసి సమాజ సేవలో విశేష పాత్ర పోషించారని చెప్పారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బసవేశ్వరుడు చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు.చిన్ననాటి నుంచే సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని,అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. వీరశైవ ధర్మాన్ని ప్రచారం చేసి,మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్,కిరణ్ మరియు నాయకులు సంఘ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైరల్ వీడియోపై తండ్రి వివరణ

**'చదువుకోమన్నానేగానీ హింసించలేదు'**

**సోషల్‌మీడియా ప్రచారాలు అవాస్తవమని ఆవేదన**

**మందమర్రి, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** మందమర్రిలో తండ్రి,కూతురు ఘటనకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో సంచలనం రేపింది. ఈ ఘటనపై తండ్రి కామెరా ఆనంద్ సోమవారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో వివరణ ఇచ్చారు.తన కూతురు చదువుపై దృష్టి పెట్టించేందుకు చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి భయపెట్టానేగానీ, ఎలాంటి హింస చేయలేదని స్పష్టం చేశారు. "నేను క్రూర మృగాన్ని కాదు.. చదువుకోమన్నానేగానీ ఇలా చేశాను" అని తెలిపారు.చదువుకు దూరంగా ఉండి అల్లరి చేస్తున్న కూతురిని సరిదిద్దాలనే ఉద్దేశంతో సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ వెనుక ఉన్న చెట్ల ప్రాంతాన్ని అడవిగా చూపిస్తూ హెచ్చరించానని చెప్పారు. పులులు, సింహాలు, విషసర్పాలు ఉంటాయని చెప్పి భయపెట్టానని, చదువుకోకపోతే అక్కడే వదిలేస్తానని మాత్రమే బెదిరించానని పేర్కొన్నారు.తర్వాత కూతురు చదువుకుంటానని చెప్పడంతో ఇంటికి తీసుకెళ్తుండగా, గుర్తుతెలియని వ్యక్తి వీడియో తీసి వాట్సాప్‌లో పోస్టు చేయడంతో అది సోషల్‌మీడియాలో వైరల్ అయిందన్నారు. దీంతో తనపై అసభ్యకర వ్యాఖ్యలు, బెదిరింపులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరిపి ఎలాంటి తప్పు జరగలేదని నిర్ధారించినట్లు తెలిపారు. అలాగే మంచిర్యాల జిల్లా చిల్డ్రన్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కూడా తన కూతురు క్షేమంగా ఉందని ధృవీకరించినట్లు చెప్పారు. తప్పుడు ప్రచారాల వల్ల తమ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోందని, పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతే సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టాలని ప్రజలను ఆయన కోరారు.




# డయాలసిస్ సేవల విస్తరణకు అడుగులు

**లక్సెట్టిపేట్, భీమిని, వేమనపల్లిలో కొత్త కేంద్రాలు**

**జిల్లా ఆసుపత్రిలో అదనపు బెడ్స్ ప్రతిపాదన**

**మంచిర్యాల, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో డయాలసిస్ సేవలను విస్తరించేందుకు వైద్య ఆరోగ్యశాఖ కసరత్తు ప్రారంభించింది. కొత్త కేంద్రాల ఏర్పాటు, పాత ఆసుపత్రుల్లో అదనపు బెడ్స్ పెంపుపై త్రీ-మెన్ కమిటీ సోమవారం పరిశీలనలు నిర్వహించింది. లక్సెట్టిపేట్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్ తదితరులు సందర్శించారు. భీమిని, వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరో బృందం పరిశీలించింది.ప్రతి కేంద్రంలో ఐదు డయాలసిస్ బెడ్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా రెండు బెడ్స్ పెంచే అంశాన్ని కూడా పరిశీలించారు.కేంద్రాల్లో వైద్యుల అందుబాటు, అనస్తీషియా నిపుణులు, పేషంట్ కేర్ సదుపాయాలు, తాగునీటి వసతి, పరీక్షల కోసం తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్ సేవలు వంటి అంశాలను సమీక్షించారు. రోగుల బంధువులకు అవసరమైన సౌకర్యాలపై కూడా అధికారులు దృష్టి సారించారు.పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్, ఆరోగ్యశాఖ కమిషనర్‌కు సమర్పించనున్నారు. డయాలసిస్ రోగులకు సమీపంలోనే సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.



# గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ శివారులో గల ఎర్రమాద రమణారెడ్డి మామిడి తోటలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీ పనస కృష్ణ (52) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు



పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు గ్రా. కాలకోవా మ. మునగాల జి. సూర్యాపేట వాసి గత రెండు సంవత్సరాలుగా తన భార్య నీలమ్మతో కలిసి నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు ఇటీవల కాలంలో మద్యానికి బానిస కావడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి ఈ క్రమంలో శనివారం నాడు ఇద్దరి మధ్య గొడవ జరగగా తన భార్య కుమార్తెతో కలిసి తన పుట్టింటికి వెళ్లడంతో మృతుడు మనస్థాపానికి గురై గడ్డి మందు సేవించడం జరిగింది. స్థానికులు వెనువెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు పనస వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

# మహాసభల కరపత్రాల విడుదల

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 23, 24, 25 వ తేదీ లలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3 వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, ఉపాధ్యక్షులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా లు రైతులకు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు వారు మహాసభల కరపత్రాలు విడుదల చేశారు.రైతాంగ సమస్యల పై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు జాతీయ స్థాయి నాయకులు హాజరయ్యి ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కోనేటి రాములు,చొప్పరి మల్లేశం, పల్లపు పెంటయ్య, శివ కుమార్, నర్సింహా, శివ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం



మంచిర్యాల, ఏప్రిల్ 20 (క్రైమ్ మిర్రర్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం సకాలంలో అందించాలని సూచించారు. వంటశాల, నిల్వ గదులను తనిఖీ చేసి శుభ్రతపై రాజీపడవద్దని హెచ్చరించారు.ఇంటర్మీడియట్‌లో అనుత్తీర్ణులైన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి బోధన ప్రమాణాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆదర్శ పాఠశాల వసతి గృహంలో కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల పనులను పరిశీలించారు. రూ.129.25 కోట్లతో ఆసుపత్రి, రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం జరుగుతోందని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని గుత్తేదారులు, అధికారులను ఆదేశించారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి విరాళం

సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెనకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ రూ. 51వేలు విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సోమవారం వెల్దండలోని వారినివాసంలో కలవగా ఈ సందర్భంగా విరాళం చేశారు. మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆలయ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కున పాండు వార్డ్ మెంబర్ శేఖర్,ఆనంద్, నీరాజన్ బలరాం ,జగిలి ఆనంద్ ,గోరటి భరత్ ,డేవిడ్,రాజు,చంద్రమౌళి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,సంజీవ,చిన్న,సుధాకర్ ,కిరణ్,అంజి తదితరులు పాల్గొన్నారు.



# అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- చేనేత కార్మికులు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...
- మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్
- మండల వైద్యాధికారి కాటంరాజు
- డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ యశోద, డాక్టర్ సుమన్ కళ్యాణ్





చౌటుప్పల్,ఏప్రిల్ 20, క్రైమ్ మిర్రర్ : ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ఆరోగ్య శిబిరాలను చేనేతలు సద్వినియోగం చేసుకోవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు నేతకారుల కోసం ప్రత్యేక ఆరోగ్య పరిశీలన శిబిరంను మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటం రాజు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ , వైస్ చైర్‌పర్సన్ గోషిక వినయ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న నేత కార్మికులకు ఉచిత వైద్యాన్ని అందించి అవసరమైన వారికి మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. యశోద, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సుమన్ కళ్యాణ్ , కౌన్సిలర్లు దేప రమ్య రాజు, పిల్లలమర్రి మధుసూదన్,హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు , ఏడీవో హ్యాండ్లూమ్స్ మోహన్ రెడ్డి , నిపుణులైన వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్‌పీలు ఆరోగ్య సిబ్బంది, చేనేత కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఏ టి సి, ఐ టి ఐ కళాశాలల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూరు, క్రైమ్ మిర్రర్: మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ఏ టి సి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ) మరియు ఐటిఐ కళాశాలలో నూతన భవనాల నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ స్థలాన్ని చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో చండూరు రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు మునుగోలు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఏ టి సి మరియు ఐటిఐ కళాశాలల నిర్మాణాలను ఒకే క్యాంపస్ లో ఉండే విధంగా ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవో మరియు ఎమ్మార్వోలకు సూచించారు.. వెంటనే నల్గొండ కలెక్టర్ కి ఫోన్ చేసి 5 ఎకరాల ప్రభుత్వ స్థల కేటాయింపు విషయంలో వేగంగా పనులు జరగాలని సూచించారు... అనంతరం ఇటీవల చండూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం కొరకు బంగారుగడ్డ శివారులో శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని సందర్శించి... భవిష్యత్తు 50 సంవత్సరాలకు ఉపయోగపడే విధంగా మెయిన్ రోడ్డుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణం ఉండాలని పక్కనే ఉన్న దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఫోన్ చేసి తెలిపారు... వెంటనే స్పందించిన కమిషనర్ నివేదిక తెప్పించుకొని వెంటనే దేవాదాయ శాఖకు చెందిన భూమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, సర్వేయర్ నాగరాజు, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాస్ తో పాటు చండూరు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...



# మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్&డైరెక్టర్ శ్రీదేవిని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపాలిటీ చైర్పర్సన్ బాలమణీ భాస్కర్

క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ సోమవారం రోజు కమిషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్&డైరెక్టర్ (సిడిఎంఎ)టి కె శ్రీదేవి(ఐఎస్)ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సిడిఎంఎ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా





కోరినారు. తదుపరి డిటిసిపీని కలిసి ఆలేరు మున్సిపాలిటీకి టౌన్ ప్లానింగ్ అధికారిని కేటాయించవలసినదిగా కోరడమైనది.అనంతరం ఈఎన్సీని కలిసి ఆలేరు మున్సిపాలిటీకి ఏఈ ని కేటాయించడంతో పాటు 15 కోట్ల నగర అభివృద్ధి నిధుల పనులు మరియు 15 కోట్లు టియుఎఫ్ఐడిసి నిధుల పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు సహకరించ వలసినదిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మెరుగైన సౌకర్యాలు

- విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేయాలి...
- మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్




**చౌటుప్పల్,ఏప్రిల్ 20,క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రం బీసీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు లతో కలిసి వారి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. బడిబాటనుద్దేశించి చైర్ పర్సన్ మాట్లాడుతూ.. సర్కారుబడుల్లో టీచర్లు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులు ఎదుగుదలకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫార్మ్స్, భోజనం, రాగి జావా అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదివించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది గొప్ప గొప్ప ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు బాలకృష్ణారెడ్డి, వెంకటేష్, సంతోష్, శివాజీ, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘనంగా నారా చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, ఏప్రిల్ 20,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్,చౌటుప్పల మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్, నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ నాయకునిగా స్వర్గీయ ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేసి,ఎన్టీఆర్ అడుగుజాడల్లో పార్టీని బలపేతం చేసి భారతదేశ చరిత్రలో నిలిచిన మహోన్నత వ్యక్తి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అనంతరం దేవాలయంలో వారి పేరు మీద ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, చౌటుప్పల మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్,ఐతెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, ఆరగొని అశోక్ గౌడ్, పాశం రఘుపతి,యాట వెంకటేశం,తడక కోటేష్,గోషిక పాండు,అశోక్ గౌడ్, గోవిందా చారి,కలమ్మ,ఆకుల శంకరయ్య,అంజిరెడ్డి,సింగిరెడ్డి సురేందర్ రెడ్డి,గుర్రం యాదగిరి, అంతటి కిష్టయ్య,చౌటుప్పల తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్,సాయి, లక్కారం వెంకటేశం,సంజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అందరూ సమానమే అని బోధించిన గొప్పవ్యక్తి బసవేశ్వరుడు

నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట(క్రైం మిర్రర్):** కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడడంతో పాటు సమాజంలో అందరూ సమానమేనని బోధించిన గొప్ప మేధావి బసవేశ్వరుడు అని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. 12వ శతాబ్దం సంఘ సంస్కర్త మహాత్మ బసవేశ్వరుని 893వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన బసవేశ్వర వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మిక, సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పేర్కొన్నారు. 900 సంవత్సరాల క్రితమే కుల, మత వర్ణ విబేధాలు లేని సమాజం కోసం బసవేశ్వరుడు చేసిన పోరాటం, మానవీయ విలువల కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడు అందరూ సమానమే అనే సందేశం నేటికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘ సభ్యులకు వివిధ ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య ఆధ్వర్యంలో కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విభాగాలు రెవెన్యూ, ఐసిడిఎస్, హెల్త్, బ్యాంకింగ్, బీసీ, ఎస్టీ, ట్రైబల్, మైనార్టీ శాఖఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, ఐసిడిఎస్ కవిత, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ పూనమ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాములు, ప్రాజెక్ట్ అధికారి కరుణాకర్, సివోలు, ఆర్‌పీలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# అరూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించే అవకాశాన్ని కల్పిస్తూ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునే విధంగా ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు తక్షణ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని గుండ్ల సింగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహాసిల్దార్ శ్రీనివాస రావు, ఎంపిడిఓ సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యం నాణ్యత, తూకం ప్రక్రియ, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యానికి తేమ శాతం రాగానే కాంటాలు వేయించాలని, తూకం విషయంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతులకు చెల్లింపులు సమయానికి జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# ఖానాపూర్ రోడ్డు విస్తరణ బాధితులకు అండగా ప్రభుత్వం

**170 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామం సబితా నగర్‌లో రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లను కోల్పోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. రోడ్డు వైండింగ్‌లో ఇళ్లు కోల్పోయిన 170 బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పిస్తూ, వారికి కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ ఇళ్లకు సంబంధించిన పట్టాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం ఇళ్లను త్యాగం చేసిన పేదలందరికీ తగిన న్యాయం చేయాలనే ఉద్దేశంతో వారికి మెరుగైన వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. పారదర్శకమైన పద్ధతిలో అర్హులైన 170 మందికి ఈ కేటాయింపులు జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు గూడు కల్పించినందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల ఎమ్మార్వో శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, ముంగి జైపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ (కృష్ణ ), అశోక్ యాదవ్, నరసింహ, ఖానాపూర్ మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, ఏర్పుల కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....





# హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్



**గండిపేట(క్రైం మిర్రర్):** హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన మోహమ్మద్ అహ్మద్ సుమారు 15 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి సులేమాన్‌నగర్ ప్రాంతంలోని మెట్రో ఫర్నీచర్ షాప్‌లో పని చేస్తున్నాడు. అందులో పని చేస్తున్న జిర్రా ప్రాంతానికి చెందిన మహమూద్‌ను పనిలో నిర్లక్ష్యం చేస్తున్నాడని గత రెండు నెలల క్రితం మార్చి అజీజ్ అనే మరో కార్మికుడిని నియమించారు. అప్పటి నుంచి మహమూద్ పలుమార్లు షాపు వద్దకు వచ్చి తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సిన వస్తుందని బెదిరిస్తూ వస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం షాపులో ఎవరు లేని సమయంలో అజీజ్‌పై దాడి చేశాడు. స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించారన్నారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా సుమారు 11.30 గంటల సమయంలో ఇంతకు ముందు పని నుంచి తొలగించబడిన మహమూద్ షాపులోకి ప్రవేశించి నిద్రిస్తున్న అజీజ్‌పై దాడి చేసినట్లు నిర్ధారించుకున్నారు. ఉద్యోగం నుంచి తొలగించడం వల్ల కక్ష పెంచుకొని ఈ దాడికి పాల్పడ్డట్టు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి**



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు సరైన ధృవపత్రాలు జత చేసి ధరఖాస్తులు చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. గండిపేట మండలంలోని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని 104 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు పేద, మైనార్టీ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. వారి వివాహ ఖర్చుల భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుపేద కుటుంబాల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అయితే సంక్షేమ పథకాలపై అవగాహన లేని వారు వాటికి ధరఖాస్తులు చేసుకోవడం లేదని కేవలం షాదీముబారక్, కళ్యాణలక్ష్మిపథకాలకే ధరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. ఒంటరి మహిళల కోసం కూడా ప్రభుత్వం ఆసరా ఫించన్ ఇస్తుందని సంబంధిత బల్దియా అధికారులను కలిసి ఈ పథకానికి ధరఖాస్తులు కూడా చేసుకోవచ్చునని ఆయన నాచించారు. దళితులు, మైనార్టీ యువకులు, నిరుద్యోగ యువతుల కోసం కూడా ఎన్నో పథకాలు అమలులో ఉన్నాయని బహు కొద్ది మంది మాత్రమే వాటి వల్ల లబ్ధిపొందడం జరిగిందన్నారు. ఉద్యోగం లభించని చదువుకున్న యువత సొంతంగా వ్యాపారం చేసుకోవడానికి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తుందని దీనిపై సబ్సిడీ కూడా ఉన్నదని ఆయన గుర్తు చేశారు. మహిళలు స్వయం ఉపాధి కోసం డ్వాక్రా, పొదుపు సంఘాలు స్థాపించి ఉపాధి పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో గండిపేట్ మండల ఎమ్మార్వో శ్రీనివాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, ముంగి జైపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ (కృష్ణ ), అశోక్ యాదవ్, నరసింహ, ఖానాపూర్ మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, ఏర్పుల కుమార్, అధికారులు, నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు



## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా బసవ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు (ఎం) ఏప్రిల్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక సంస్కర్త, వీరశైవ లింగాయత్ ఆరాధ్య దైవం జగద్గురు బసవేశ్వరుని 893 వ, జయంత్యోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు నాయక్ బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు పుర పౌరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లావణ్య బసవేశ్వరుని జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య,డిప్యూటీ తహశీల్దార్ సయ్యద్ సఫీయోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్, ఏఆర్ఐ వెంకటేశ్వర్లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. మోత్కూర్-భువనగిరి మెయిన్ రోడ్డుపై సిద్ధపురం కమాన్ దగ్గర మహాత్మా బసవేశ్వరుని విగ్రహం దగ్గర స్వామివారికి పుష్పమాలలతో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం ఆత్మకూరు(ఎం) మరియు మూటకొండూర్ కమిటీ వారు ఘనంగా జయంతిని నిర్వించడం జరిగినది.

## వడ్డే గోపన్న విగ్రహావిష్కరణ

**పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా రోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో సోమవారం రోజు జరిగిన వడ్డే గోపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

